
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 10, మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## కూనంనేని సమక్షంలో 130 కుటుంబాలు సిపిఐలో చేరిక

-ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐనే
-పార్టీ శ్రేణులు భాధ్యతాయుతంగా పనిచేయాలి
-సమస్యల పరిష్కారమే సిపిఐ అజెండా
-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





2 లో..

# గెలుపు మాదే... ఎవరికి వారు ధీమా

- మూడు పార్టీల మధ్యనే ప్రధానపోటీ
- ఆశలపల్లకిలో ప్రధాన పార్టీలు
- రెండు రోజుల్లో ఆగిపోనున్న మైకుల హోరు
- ఇంటింటి ప్రచారంలో పార్టీల నాయకులు, కార్యకర్తలు
- రేవంత్‌రెడ్డి, కెసిఆర్, జె.పి.నడ్డాలతో ప్రచారం

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా ఖమ్మం పార్లమెంట్ నుండి బరిలో దిగిన ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత నెల 25వ తేదీన నామీనేషన్ల గడువు పూర్తి అయిన నాటి నుండి ఖమ్మం పార్లమెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో ఆయా రాజకీయా పార్టీల నాయకులు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలను ప్రారంభించడమే కాకుండా ఎన్నికల గడువు దగ్గర పడుతుండటంతో వారి ప్రచార కార్యక్రమాలను హోరెత్తించారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం అసెంబ్లీ స్థానాలు జనరల్ స్థానాలు కాగా సత్తుపల్లి, మదిర ఎస్సి, వైరా, అశ్వారావుపేటలు ఎస్టీ స్థానాలుగా నిర్ధేశించబడ్డాయి.



2 లో..

## పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

-పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా భాధ్యతగా వ్యవహారించాలి
-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




2 లో..

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు,సిబ్బంది పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా భాధ్యతగా వ్యవహారించాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్బంగా ఈవిఎం ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

## అధికారుల రాకతో ఓటు వేస్తామన్న గిరిజనులు..



4 లో..



# రఘురాంరెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

రఘురాంరెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు.
-రఘురాంరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి.
-మాతతత్వ, కార్పొరేట్ పార్టీకి తెలంగాణలో అడుగుపెట్టనీయం.
-బిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లే.
-మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇండియా కూటమిని గెలిపిద్దాం
-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ద విస్తృత ప్రచారం.

2 లో..



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)– సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ కు పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. రామ సహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ గురువారం పట్టణంలోని పలు వార్డులలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వంనికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దాంగా ఉన్నారు అని, పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు.

సూర్య
శుక్రవారం 10, మే 2024

# గెలుపు మాదే... ఎవరికి వారు ధీమా

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 6 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోగా కాంగ్రెస్, సిపిఎం మద్దతుతో సిపిఐ అభ్యర్థి గెలుపొందారు. గత ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని వామపక్ష పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామ్‌రెడ్డిగెలుపుపై కాంగ్రెస్, వామపక్ష పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు విజయంపై ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు సైతం గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే కేంద్రంలో ఎన్‌డిఎ కూటమిలో ప్రధానమంత్రి హోదాలో ఉన్న బిజెపి నేత నరేంద్రమోడి గత 10 యేళ్ళ కాలంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడంలో ఇతర దేశాలకు ధీటుగా చేయడమే కాకుండా దేశ కీర్తి ప్రతిష్టలను పెంచిన పార్టీ బిజెపి అభ్యర్థిగా తాండ్ర వినోద్‌రావు సైతం తానే గెలుస్తున్ననంటూ నియోజకవర్గంలో విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం వల్లనే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఆ పార్టీ నేతలు నమ్మకం పెట్టుకున్నారు. గత ఎన్నికల్లో తమకు ప్రజలు ఓటు వేయకుండా తిరస్కరించారని కాంగ్రెస్ మాయ మాటలతో ఆ పార్టీని గెలిపించి పోసపోయారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తుకుంటున్నారు. తాను ఖమ్మం జిల్లా వాసినని కాంగ్రెస్ అభ్యర్థి వలస వచ్చిన వ్యక్తి అని తనపై ప్రజలకు నమ్మకం కలగడమే కాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడి చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్లనే తాను గెలుస్తానంటూ వినోద్‌రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా 3 ప్రధాన రాజకీయ పార్టీలు కొత్తగూడెం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధిస్తామని నమ్మకంతో ఉన్నారు. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా తొలిసారిగా కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బహిరంగ సభ నిర్వహించారు. అదేవిధంగా బిఆర్ఎస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. 3 పార్టీలు నిర్వహించిన సభలకు ప్రజలు భారీఎత్తున పాల్గొన్నారు.

**– ఇంటింటా ప్రచారంలో నాయకులు కార్యకర్తలు**

బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆయా పార్టీల నాయకులు పాల్గొని వెళ్లిన అనంతరం నియోజకవర్గసాయి నాయకుల సూచనల మేరకు గ్రామగ్రామాన పట్టణంలోని పలు వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయా పార్టీలు విడుదల మ్యానిఫెస్టోల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రతి ఇంటికి అందించి తమ అభ్యర్థికే ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. సందెట్లో సడేమియా అంటూ అధికార దాహంతో కొంతకాలం ఊలలాడిన ప్రధాన నాయకులతో పాటు చోటమోట నాయకులు సైతం పార్టీలు మారారు. ప్రధానంగా బిజెపి పార్టీ నుండి అనేకమంది కాంగ్రెస్‌లో చేరారు. ఇవ్వన్ని తమకెందుకులే.... తమ పని తాము చేసుకుంటూ పోతాము అనే యోచనలో ఉన్న ఓటర్లు మాత్రం పోలింగ్ రోజున తాము ఓటుహక్కు వినియోగించుకుంటాము అన్నవిధంగానే ఉన్నారని చెప్పవచ్చు. కొత్తగూడెం నియోజకవర్గంలో తమకే భారీ మెజార్టీ వస్తుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆశలపల్లకిలో ఉన్నారు. బిజెపి మాత్రం నరేంద్రమోడి చెపుతూ తమ అభ్యర్థినే గెలిపించాలని కోరుతున్నారు.

**– ఈ నెల 11వ తేదీతో ముగియనున్న ప్రచార కార్యక్రమాలు**

గత నెల 25వ తేదీ నుండి నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలతో పాటు ప్రచార వాహనాల్లో మైకుల హోరుతో కొనసాగిన ప్రచార కార్యక్రమాలు ఈ నెల 11 తేది సాయంత్రం 5గంటలకు ముగియనున్నాయి. ఇదిలా ఉండగా ఒకవైపు ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తునే ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ఆకట్టుకునేందుకు తాయిలాలను ప్రకటించడమే కాకుండా అందిస్తూనే ఉన్నారు. ఏది ఏమైనా ఈ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో 35 మంది అభ్యర్థులు బరిలో నిలవగా 3 జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి కాగా ప్రాంతీయ పార్టీ ఇంకా కొనసాగుతున్న బిఆర్ఎస్‌తో పాటు స్వతంత్రులు బరిలో నిలిచారు. ప్రధానంగా 3 పార్టీల మధ్య జరుగుతున్న పార్టీ ఎవరికివారు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికి గెలుపు ఎవరిని వరించనుందో వేచి చూడాల్సిందే.....

# రఘురాంరెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు



కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మతతత్వ కార్పొరేట్ పార్టీలను తెలంగాణలో అడుగుపెట్టనీయబోవని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంటు సాక్షిగా బిజెపి ప్రభుత్వం తెస్తుంటే పరోక్షంగా సహకరించిన టిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని 20 సంవత్సరాల దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టారని ఆరోపించారు. రఘురాంరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రతి బూతులో ప్రతి ఓటర్లు కలిసి మోడీ నిరంకుశ పాలనపై చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగారపు శ్రీనివాసరావు, మడుపు ఉపేంద్ర చారి, వై వెంకట్రామయ్య, జకరయ్య, వైయస్ గిరి, ఎస్ కే పాషా, సాయి, గాలి పద్మ లక్ష్మి, అన్నారపు అశోక్, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో 130 కుటుంబాలు సిపిఐలో చేరిక

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐనే,పార్టీ శ్రేణులు భాద్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం 'శేషగిరిభవన్'లో జరిగిన సమావేశంలో లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీకి చెందిన లగడపాటి రమేష్ చంద్, తేలిక పుల్లయ్య, గంపల రవీందర్, సుజాతనగర్ మండలం కోమటిపల్లి గ్రామపంచాయతీకి చెందిన మూడ్ భీమ్లా, కొర్ర శ్రీను, బాబూలాల్, కొత్తగూడెం మున్సిపాలిటీ 28, 30వ వార్డులకు చెందిన దాసరి శ్రీను, జె శ్రీనివాస్, తాడూరి రుక్మిణి, కోరి దేవి, సాగరపు వెంకటలక్ష్మి నేతృత్వంలో మూడు ప్రాంతాలకు చెందిన 130 కుటుంబాలు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీకండివా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జక్కుల రాములు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతు సాయికుమార్, తాళ్ల వెంకటేశ్వర్ రావు, యూసఫ్, బానోత్ గోవిందు, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, రత్నకుమారి, భూక్యా శ్రీను, మంగియా తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో గురువారం కొత్తగూడెం క్లబ్ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ విధుల పట్ల అధికారులకు,సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కృషి చేయాలని తెలియజేశారు. రౌడీ షీటర్లు,సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,డిఎస్పీలు రెహమాన్,చంద్ర భాను,సతీష్ కుమార్,రవీందర్ రెడ్డి, సీఐలు,ఎస్సైలతో పాటు రూట్ మొబైల్స్ ఇంచార్జ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలి

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ నాయకులు ఎట్టి నరసింహారావు పిలుపు నిచ్చారు. గురువారం టేకులపల్లి మండలం బోడు పంచాయతీ ఒడ్డుగూడెంలో ఉపాధి హామీ కూలీల వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి అన్నీ రంగాలని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి దేశ సంపదను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతుందని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్– బిజెపిలను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత మంగమ్మ, చింత పాపారావు, చింత కృష్ణ, కుంజ నాగేశ్వరరావు, చింత బాలకృష్ణ, పూనెం మనుమంతరావు, పూనెం కృష్ణ, పూనెం సామ్రాట్, కల్తీ లక్ష్మీనారాయణ, పూనెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం 10, మే 2024

# మహబూబాద్ పార్లమెంట్ బిఆర్ ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు ఖాయం

### -బిఆర్ఎస్ పార్టీ మండల సమన్వయనాయకులు అకోజు సునీల్ కుమార్..



భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్):- మే 13న జరగనున్న పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గం గులాబీ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు ఖాయమని బిఆర్ఎస్ భద్రాచలం మండల సమన్వయ నాయకులు ఆకో జు సునీల్ అన్నారు.పార్లమెంటు ఎన్నికల ప్రచారం నేపథ్యంలో భాగంగా భద్రాచలం పట్టణంలో పలుకాలనీలలో మహబూబాద్ పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.అన్ని పదవులు అధికార పక్షానికి ఇస్తే ప్రశ్నించే గొంతులు ఉండవని కనుక తెలంగాణ నినాదం శిరస్థాయిగా ఉండాలంటే పార్లమెంటు సభలో టిఆర్ఎస్ ఎంపీలు కూడ ఉండాలని ఆయన సూచించారు.ఈ క్రమంలో భద్రాచలం పట్టణంలో పలు వార్డులలో టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ నేతృత్వంలో కార్యకర్తలతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టిఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ప్రజల బాగోగులు కోరుకున్న పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.తెలంగాణ హక్కులను కాపాడే పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని గులాబీ పార్టీ నేత కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాలుగు నెలలు గడిచిపోయినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం కావడంతో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. టిఆర్ఎస్ పదేండ్ల కాలంలో త్రాగునీరు, సాగునీరు, రైతులకు 24 గంటలు కరెంటు అందించడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సాగునీరు త్రాగునీరు కరెంటు విషయంలో అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ప్రజలకు కూడా అర్థమైందని ఆయన వాపోయారు. బి ఆర్ ఎస్ ప్రతిపక్షం హోదాలో కొనసాగుతున్నప్పటికీ ప్రజల పక్షాన ప్రజా అభివృద్ధి ,సంక్షేమ%శీ%, రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేయడానికి టిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.మహబూబాద్ మానుకోట పార్లమెంటు పరిధిలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మాలోత్ కవిత చేపట్టిందన్నారు.ప్రజలందరూ ఆలోచించాలని పదవులన్నీ అధికార పక్షానికి ఇస్తే ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు ఉండవని చట్టసభల్లో ప్రతిపక్ష పాత్ర పోషించే వ్యక్తులు ఉంటే ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో నరసింహారావు .రాఘవులు ఇమామ్ కాసిం. శ్రావణి నరసింహులు. ప్రదీప్ .రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# పిఎం హెచ్ హాస్టల్ వర్కర్ల 15నెలల వేతనాలు చెల్లించాలి

### -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతి..



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ పోస్టుమట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్లకు 15 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని అందుకు అవసరమైన బడ్జెట్ విడుదల చేయించాలని కోరుతూ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పర్యటనకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి తేజ రమేష్ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు వేతనాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. ఇప్పటికే అనేకసార్లు ఐటిడిఏ అధికారులను గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కలిసి వినతి పత్రాలు అందజేసినప్పటికీ వేతనాల చెల్లింపులు అధికారులు సరైన రీతులో స్పందించడం లేదని సిఐటియు నాయకులు మంత్రికి వివరించారు. 15 నెలల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ ను వెంటనే విడుదల చేయించాలని మంత్రికి సిఐటియు విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమస్యను ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి తెలియజేసి సాధ్యమైనంత తొందరగా వేతనాలకు బడ్జెట్ విడుదల చేయించి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించాలని సిఐటియు మంత్రిని కోరింది తప్పనిసరిగా జీవో నెంబర్ 60 అమలకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి జిల్లా కోశాధికారి జి పద్మ, గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ తదితరులు ఉన్నారు.

# చెక్ పోస్ట్ లలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి



### -ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సరిహద్దులలో ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ లలో పనిచేసే బృందాలు చాలా పగడ్బందీగా ఉండి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన డబ్బు, మద్యం ,గంజాయి లాంటి వస్తువులు సరఫరా అయ్యే అవకాశం ఉంటుందని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ అన్నారు. గురువారం మొరంపల్లి బంజర లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్టును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తో కలిసి ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకౌంటింగ్ బృందాలు ,వీడియో సర్వేయింగ్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల దగ్గర పడుతున్నందున ఎంపీ బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బు ,మద్యం రవాణా చేసే అవకాశం ఉన్నందున, మోటార్ సైకిల్ మొదలుకొని పెద్ద వాహనాల వరకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. తనికిల్లో పట్టుబడ్డ డబ్బు ఇతర వస్తువులు ప్రతిదీ రికార్డులో పొందుపరచాలని ,ప్రతిదీ వీడియో కవరేజ్ చేయాలని అన్నారు. అనంతరం సారపాక లోని బిపిఎల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆరు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ప్రతి పోలింగ్ స్టేషన్లో తప్పనిసరిగా కరెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులు, పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా అన్ని



సౌకర్యాలు కల్పించాలని, అలాగే పోలింగ్ కేంద్రాలలో ముందు ఓటర్లు బార్లు తీరి ఉన్నప్పుడు వారికి ఎండలు తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయాలని ,మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని అందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్, మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, ఆర్ ఐ నరసింహారావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంటు అభ్యర్థి కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించండి

### -పొడుగు నరసింహారావు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీచేస్తున్న రెండు విప్లవ పార్టీలైన సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపైఓట్లేసి గెలిపించాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహరావు, మాణిక్యారం సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ పిలుపునిచ్చారు.గురువారం ఇల్లందు మండలం మాణిక్యారం పంచాయతీ ఎల్లాపురం తండాలో నిర్వహించిన ప్రచార గ్రూప్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడారు.కేంద్రంలో మతోన్మాద బిజెపి



ప్రభుత్వం గత 10 సంవత్సరాల పాలనలో కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించిందని విమర్శించారు.దేశ సంపదను దేశ,విదేశీ భౌలజాతి సంస్థలకు పేదవాడి శ్రమనంత దోచి పెట్టాలని కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. అందుకే ఈనెల 13న జరిగే మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్, బిజెపిలను ఓడించాలని ఓటర్లను కోరారు.గత ఐదు దశాబ్దాలుగా ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా ఎన్నో పోరాటాలు నిర్వహించి నిస్వార్థంగా పోరాడుతున్న సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ అభ్యర్థి గా మోకాళ్ళ మురళి కృష్ణ ఎన్నికల్లో పోటీలో నిలిపిందని కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ కొండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగన్న,లచ్చిరాం, భాను,రాందాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దాం

### -నామా గెలుపు కోసం బిఆర్ఎస్ విస్తృత ప్రచారం...

### - ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- మన ప్రాంత ప్రయోజనాల కోసం పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకైనా నామా నాగేశ్వరరావును గెలిపిద్దామని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పెంట్లం, అబ్బుగూడెం గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పర్యటించి ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలకు వెళ్లి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామాన్ని గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడ పిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరంగా కెసిఆర్ ప్రవేశపెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు పెళ్లిళ్లు జరిగితే లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించిన ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు జడ్పిటిసి భారత లాలమ్మ, ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, నాయకులు వేముల హరీష్, కొత్తూరి వెంకటేశ్వరావు, చల్లా రమేష్, భూపతి నరసింహారావు, బోయినపల్లి గోపీనాథ్, వద్ది వెంకటేష్, బొల్లంపల్లి ప్రవీణ్, పెద్దారపు నాగరాజు, బత్తుల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, బిఆర్ఎస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ నుండి300మంది కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరడం అవాస్తవం

**-చేరిన వారు గత కొంతకాలం గా బి ఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్న వారే...**

**-కొంతమంది పార్టీకి రాజీనామా చేశారు**

**-కొంతమందిని పార్టీ సస్పెండ్ చేసింది**

**-తేల్చి చెప్పిన భద్రాచలం నియోజకవర్గం సమన్వయ నాయకులు మానెం..**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- బిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ నాయకులు చేసుకునే ప్రచారంలో నిజం లేదని సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు అవాస్తవమని భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్యాయ నాయకులు మానేం రామకృష్ణ అన్నారు. అంతేగాని నిజమైన బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని తెలిపారు.గురువారం భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో 300 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని వస్తున్న వార్తలు అవాస్తవమని. చేరిన వారు గత కొంతకాలంగా పార్టీకి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని కొంతమంది వారికి వారే స్వచ్ఛందంగా రాజీనామా చేశారని మరికొందరుని పార్టీ సస్పెండ్ చేసిందని అంతేతప్ప నిజమైన గులాబీ కార్యకర్తలు ఎవరు పార్టీ మారలేదని క్షేత్ర స్థాయిలో పార్టీ బలంగా ఉందని ఆయన అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న ప్రకటనలు ఖండిస్తున్నామని మానేం రామకృష్ణ మీడియాకు తెలిపారు.ఎన్నికల సమయంలో అధికార పార్టీ వైపు వెళ్లాలని ఆలోచన కొందరిలో కలుగుతుందని రాజకీయ పార్టీలలో ఇలాంటి చేరికలు .రాకపోకలు, పార్టీలు మార్చడం సాధారణమని ఆయన కొట్టిపడేశారు.మహబూబాద్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకై కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలు అధైర్య పడ వద్దని ఈనెల 13న జరగబోయే పార్లమెంటు సాధారణ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత విజయం తథ్యమని ఆయన జోష్యం చెప్పారు. కష్టకాలంలో పార్టీతో ఉన్నవారికి భవిష్యత్తులోపార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఎన్నికల్లో కవితక్క గెలుపుకై శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అధికారుల రాకతో ఓటు వేస్తామన్న గిరిజనులు..







**-ఓటు హక్కుపై అవగాహన కల్పించిన అధికారులు.**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-ఆదివాసి గిరిజనులమైన తమ తమ సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కరించడం లేదని తమకు ఉపాధి కల్పించడం లేదని ఓటును బహిష్కరిస్తామని బ్యానర్లు కట్టారు. శబరిమలపాడు ఆదివాసి గిరిజన ప్రాంతానికి అధికారుల రావడంతో వారికి తమ గోడు విన్నవించుకున్న అనంతరం ఓటు వేస్తామని గిరిజనులు తెలిపారు. ఆదివాసి గిరిజన సమస్య అధికారులకు తెలియజేసేందుకే ఓటును బహిష్కరిస్తున్నామని బ్యానర్లు కట్టామన్నారు. అంతే తప్ప రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తాము కాదనటం లేదని అన్నారు. ముందుగా సమస్యలు అధికారులకు తెలియచేశారు. అనంతరం గిరిజనులకు అర్థమయ్యే విధంగా కొత్తగూడెం డిఎస్పి, ఆర్డీవోలు సీఐ, ఎంఆర్ఓ ఎంపీడీవో మాట్లాడారు. దీంతో గిరిజనులు ఈసారైనా తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారులను కోరారు. గరిమెళ్ళపాడు నర్సరీలో ఉపాధి



కల్పించాలని, ఐటీడీఏ లో ఉన్న భూములు తమ తాత తండ్రులవని, భూమి లేకపోయినా కనీసం ఉపాధి దొరికితే చాలన్నారు. గతంలో తాము చేసిన ఉపాధి హామీ పనులకు సంబంధించి తమకు రావాల్సిన బకాయిలను గతంలో ఉన్న ఐటీడీఏ పీవో దివ్య అప్పటి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు నివేదికలు ఇచ్చినా గాని తమకు రావాల్సిన కోట్ల రూపాయల కూలీ డబ్బుల బకాయిలను ఇప్పించే నాయకుడు గానీ అధికారులు గానీ లేరన్నారు. ఐటీడీఏ నర్సరీలో గిరిజనులకు మాత్రమే టెండర్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు నాన్ ట్రైబ్ ఇచ్చిన టెండర్లను రద్దు చేయాలని ఆ టెండర్లు తమకు ఇస్తే గిరిజనులందరం కలిసి ఉపాధిని పొందుతామన్నారు. 100 రోజుల ఉపాధి హామీ పథకం తమ కడుపును నింపటం లేదని ఆవేదన వెలిబుచ్చారు. నర్సరీ పనులు మాత్రమే చేసే తాము కడియం కు వలస పోకుండా ఇక్కడే ఉపాధిని కల్పించాలని కోరారు. అంతేకాకుండా ఆదివాసీలమైన తాము వేసుకున్న గుడిసెలకు ఇంటి నెంబర్లు కేటాయించాలని ఈ ప్రజా ప్రభుత్వంలో తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులకు తెలిపారు. హామీలకు ఇది సమయం కాదని ప్రస్తుతం జరుగుతున్న ఈ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మీకు నచ్చిన వారికి ఓటును వినియోగించుకోవాలని లేదు మీకు నచ్చకుంటే నోటాను ఉపయోగించుకోవచ్చునని అధికారులు తెలిపారు. ఎలక్షన్ల అనంతరం మీ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.దీంతో ఓట్ల బహిష్కరణను గిరిజనులు వెనక్కి తీసుకున్నారు ఓట్లు వేస్తామని అధికారులకు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు గరిమెళ్ళ పాడు గిరిజన సమస్యలపై రానున్న రోజుల్లో ఏ మేరకు పరిష్కార మార్గాలు చూపుతారో వేచి చూడాల్సిందే.

## షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ల వాహనం దగ్ధం





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలంలో షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ల వాహనం దగ్ధమైన సంఘటన గురువారం జరిగింది. వాహనం డ్రైవర్ కథనం ప్రకారం... ఇల్లందు పట్టణంలోని తేజస్విని గ్యాస్ గోడౌన్ నుండి టేకులపల్లి మండలంలోని బిల్లుడు తండా గ్రామపంచాయతీ పరిధిలో గల రామకృష్ణాపురం సమీపంలో సిలిండర్ల వాహనం డ్రైవ్ చేస్తుండగా ఇంజన్లో ఒకేసారి మంటలు వచ్చాయని తెలిపారు. దాంతో అప్రమత్తమై వెంటనే కిందికి దిగి, ట్రాలీ వాహనంలో ఉన్న సిలిండర్లను దింపుతుండగా, ఇంజన్లో చేలా రేగిన నిప్పు సెగకు నాలుగు సిలిండర్లు పేలి వాహనము కాలిపోయినట్లు తెలిపారు. దింతో నాలుగు సిలిండర్లు , రూ 23 వేల నగదు కాలిపోయినట్లు వాపోయారు. ఇల్లందు ఫైర్ స్టేషన్ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు అదుపు చేసారు.

## కాంగ్రెస్, బిజెపి మాయమాటలకు మోసపోవద్దు

**-బి ఆర్ ఎస్ ను గెలిపించండి**

**-మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కవిత**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్, బిజెపి అలవి కాని హామీలను, మాయమాటలను నమ్మి మోసపోవద్దని పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. గురువారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించాయని ఎన్నికల హామీలు నేటికీ అమలు చేయడంలో వైఫల్యం చెందాయని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ నాయకులు కోలేటి భవాని శంకర్, వట్టం రాంబాబు, తెల్లం భాస్కర్, తిరుకొల్లురి రాము, రవీందర్ రెడ్డి, సుధాకర్, రమేష్, నిట్ట రాములు, గడ్డం వీరన్న తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం 10 , మే 2024

# స్వీప్ కార్యాచరణ లో భాగంగా నేడు బైక్ ర్యాలి

## జిల్లా కలెక్టర్ వి పి.గౌతమ్




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

స్వీప్ కార్యాచరణలో భాగంగా నేడు (శుక్రవారం) సాయంత్రం 5.00 గంటలకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చే బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాముఖ్యత తెలుపుతూ, ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరు వినియోగించుకొనెలా అవగాహన, చైతన్యం కొరకు ఈ ర్యాలీ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ ర్యాలీ నేటి సాయంత్రం 5.00 గంటలకు నూతన కలెక్టరేట్ వద్ద ప్రారంభమై, శ్రీ శ్రీ సర్కిల్, జెడ్పి సర్కిల్ గుండా పెవిలియన్ గ్రౌండ్ వరకు చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఐడిఓసి శాఖాధిపతులతోపాటు సిబ్బంది ఈ బైక్ ర్యాలీలో పాల్గొనాలని, ర్యాలీలో హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని కలెక్టర్ అన్నారు.

ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సక్రమంగా ,సజావుగా జరిగేందుకు విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

# జిల్లా ఉపాధి కల్పనాధికారి కే. శ్రీరామ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరిగేలా, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ బృందాల అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మాట్లాడుతూ, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలలో ఏలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్ ను చెక్ లిస్ట్ తో సహా ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల సిబ్బందికి కౌంటర్లు ఏ విధంగా ఉండాలన్న దానిపై పూర్తి అవగాహన కల్పించారు. ఆయా అధికారులు ఇచ్చిన సూచనలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్చార్జి మెటీరియల్ , డాక్యుమెంట్స్ కు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో సెక్టార్ వారిగా ఈవీఎం, పోల్ మెటీరియల్ పంపిణీ చేయాలని, రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారీగా తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ టీంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, సహాయ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఎమ్మెల్యే కందాలకు చుక్కెదురు

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న రాజు పేట యం పీ టీ సీ సభ్యులు మోదుగు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :**

పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కూసుమంచి మండలంలో చుక్కెదురైంది .ఆయన ప్రధాన అనుచరులు గా ఉన్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర ముఖ్య అనుచరుడు, రాజుపేట నివాసి, రాజుపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైనా ఎంపీపీ బానోతు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మా -వీరారెడ్డి, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా , గురువారం ఎంపీటీసీతో పాటు ఉప సర్పంచ్ కూడా పార్టీలో చేరడంతో కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. కూసుమంచి మండలంలోని పెరిక సింగారం రాజుపేట రాజుపేట బజార్ ఎంపీటీసీ సభ్యులు రాజుపేట గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్,సి డి సి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరు వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు



# నా గెలుపు ముదిరాజుల అభివృద్ధి కి మలుపు

## ముదిరాజుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం సూర్య బ్యూరో**

తనను గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ముదిరాజుల అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని కోణార్క్ హెూటల్ లో కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో ముదిరాజులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో నామ నాగేశ్వరరావు గారు పాల్గొని మాట్లాడారు. తనకు ముదిరాజులతో బీసీ సోదరులతో మంచి అనుబంధం ఉందని చెప్పారు. తాను గెలిచిన తర్వాత వారి సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని చెప్పారు. కేసీఆర్ బీసీ ల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లాకు చెందిన బీసీ వద్దిరాజు రవిచంద్రను రెండో సారి రాజ్యసభకు పంపించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధు , ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఇతర ప్రముఖులు , కులం నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధిని పట్టించుకోని ప్రజాప్రతినిధులు..

## ఖమ్మం గడ్డ బిడ్డను... మీ సేవకుడిని

## అభివృద్ధికోసం బీజేపీ గెలిపించండి..

## సింగరేణిలో బీజేపీ రోడ్ షో...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే9) సింగరేణి గ్రామంలో పర్యటించిన బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు ..ఖమ్మం జిల్లా అభివృద్ధి పటించుకున్న ప్రజాప్రతినిధులు లేకుండా పోయారని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ కుమార్ అన్నారు. గురువారం కారేపల్లిలో బీజేపీ ప్రచారాన్ని నిర్వహించింది. అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా అభ్యర్థి తాండ్ర వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పరిశ్రమలు, యూనివర్శిటీలు, ఆసుపత్రులు, ఉన్నత విద్యాసంస్థలను రప్పించటంలో ప్రజాప్రతినిధులు విఫలమైనారని ఆరోపించారు. ఉన్నత విద్యకు, వైద్యం కోసం పట్టణాలకు





వెళ్లాల్సిన దుస్థితిని కల్పించారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధికి మోడల్ అని కొనియాడారు. తనను గెలిపిస్తే కేంద్రం నుండి రూ.వేల కోట్లు రప్పించి అభివృద్ధి చేసి చూపుతానని హామీ ఇచ్చారు. తాను ఖమ్మం గడ్డ బిడ్డనని ఇప్పటికే స్వచ్చంధ సంస్థలతో గిరిజనులకు సేవ చేస్తున్నానన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజా సేవకు మీ దగ్గరు వచ్చానని ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ కేంద్ర నాయకులు కమల్‌చంద్ర బంజ్ దేవ్ మాట్లాడుతూ భారత్ భద్రత, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నరు. కోవిడ్ మహమ్మరిని ఎదుర్కొని ప్రజలను కాపాడిన ధీరుడు మోడీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరికి గూడు, ఇంటింటికి నీరు అందిస్తున్న ఘనత ప్రధాని మోడీ దన్నారు.అభి వృద్ది కోసం బీజేపీ కి ఓటు వేయాలని కోరారు.

### బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరికలు ..

బీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు కార్యకర్తలు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో ఇటివల పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు బీజేపీ రోడ్ షోకు జనాలకు సమీకరించారు.

రోడ్ షో కు టీడీపీ, ఎంఆర్‌పీఎస్ శ్రేణులు హాజరైనారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి శ్యామ్ రాథోడ్, కృష్ణరాథోడ్, అజ్మీర వీరన్న, కల్తి రాంప్రసాద్, తురక నారాయణ, దనసరి శ్రీనివాస్, భూక్యా సుజాత, మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, ఈసం అరుణ, అజ్మీర అరుణ, దారావత్ రాజు, టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు, బోడ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ లో చివరి 72 గంటలు చాలా కీలకం

### సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే

**ఖమ్మం, సూర్య బ్యూరో,మే 9:**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో చివరి 72 గంటలు చాలా కీలకమైనవని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఏసీపీలతో పోలింగ్ కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ లో చేపట్టాల్సిన చర్యల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పోలింగ్ కు 48 గంటల ముందు చాలా కీలకమని అన్నారు. మైకులు, డీజేలు నిషేధించాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ఈ నెల 11వ తేది సాయంత్రం 6 గంటలకు ముగించాలని తెలిపారు. అయితే ఐదుగురితో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకోవచ్చుని అన్నారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు పాటించాల్సిన నియమాల గురించి వివరించారు. కరపత్రాలు, పోస్టర్ల పంపిణీ చేయరాదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో జిల్లా వ్యాప్తంగా సీఆర్‌పీసీ 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. అప్పటి నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులపై ప్రచార ప్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు ఉంచరాదని తెలిపారు. అలాగే లౌడ్‌స్పీకర్లను వాడరాదని చెప్పారు. ఈ సమయం తర్వాత నియోజకవర్గానికి బయట వ్యక్తులు ఉండరాదని తెలిపారు. అన్ని లాడ్జీలు, హెూటళ్ళు కళ్యాణమండపాలు, అతిధిగృహాలను తనిఖీలు చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి 48 గంటల ముందు నుండి మద్యం షాపులను మూసివేయాలని తెలిపారు. ఫంక్షన్ హాళ్ళల్లో కులసంఘాలు, ప్రొఫెషనల్ సంఘాల సమావేశాలు జరగకుండా చూడాలన్నారు. టివిల్లో ఇంటర్వ్యూలు నిషేధం ఉంటాయన్నారు. ప్రింట్ మీడియాలో పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎంసిఎంసి కమిటీ అనుమతి పొందిన యాడ్ లు మాత్రమే ప్రచురించాలన్నారు. ఎక్సైజ్ శాఖ మద్యం నియంత్రణ కు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. ఓటింగ్ వంద




శాతం జరిగేలా స్వీప్ కార్యాచరణ క్రింద కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నేడు సాయంత్రం నూతన కలెక్టరేట్ నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. మే 13 న పోలింగ్ లో పాల్గొని ఓటు వేయాలని కోరుతూ బల్క్ ఎస్ఎంఎస్ లు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తిచేసినట్లు ఆయన అన్నారు. ఓటరు సమాచార స్లిప్పులతో పాటు, ఓటర్ గైడ్ అందజేసి, సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. స్వచ్ఛ ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారంతో ఓటర్లలో చైతన్యానికి చర్యలు చేపట్టామన్నారు. దివ్యా%శీ%గులు, వయోవృద్ధుల కొరకు పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు, ఇట్టి వాహనాలను పోలింగ్ కేంద్రం కారిడార్ వరకు అనుమతించాలన్నారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రం లోనికి అనుమతించాలన్నారు. మీడియా వారికి ఎన్నికల సంఘముచే జారీచేసిన అథారిటీ పాసులు ఉన్నవారికి పోలింగ్ కేంద్రం లోకేషన్ కి అనుమతించాలన్నారు. ఫిర్యాదులను వెంటనే స్పందించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో, రిషిప్షన్ కేంద్రం ఖమ్మం శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేశామన్నారు. ఖమ్మం జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ల లో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రలోభాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన పై దృష్టి పెట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు పెంచాలన్నారు. ప్రతి వాహనం తనిఖీ చేయసలన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల కు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, వేణుగోపాల్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, సిఐఎస్ఎఫ్ అధికారులు మల్కిత్ సింగ్, మనోజ్ కుమార్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, మధు, ఏఎస్పీలు, డిఎస్పీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బిజేపికే మా మద్దతు

### తెలుగుదేశం నాయకులు




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో మా సంపూర్ణ మద్దతు బిజేపి పార్టీకి ఉంటుందని,ఖమ్మం పార్లమెంట్ బిజేపి అభ్యర్ధి తాండ్ర వినోదరావు గెలుపుకు తామంతా కంకణబద్దులై ఉన్నామని తెలిపారు.గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిజేపి నాయకులతో కలిసి తెదేపా నాయకులు సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా తెదెపా నాయకులు మాట్లాడుతూ

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ,తెలంగాణ తెలుగుదేశం పార్టీ , ఖమ్మం జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాధం పిలుపు మేరకు ఈ నెల 13 న జరగనున్న పార్లమెంటు ఎన్నికలో బీజేపీ టీడీపీ పొత్తు కుదిరిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తరపున బహిరంగ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోదరావు గారి విజయానికి మా శయ శక్తుల కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్రూ.వెంకట రామారావు, వినుకొండ.రమేష్, తిమ్మిడీ.రాంబాబు, మల్లూరు.మోహన్, రాచర్ల చంద్రశేఖర్, కొంగల.చెన్న కేశవ, ఉండవల్లి.శ్రీకాంత్ , బిజెపి జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ల వీరాంరాజు,సత్తుపల్లి మండలం అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,పట్టణ అద్యక్షులు ఆచంట నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరములో"ఎంపిఅభ్యర్ధినిగెలిపించాలని ఎమ్మెల్యే రాందాస్ ప్రచారం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

వైరా మండలం గన్నవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు గన్నవరం ఎంపీటీసీ యరమల సౌజన్య, యరమల రవీందర్ రెడ్డి, శీలం కృష్ణారెడ్డి శీలం వెంకటరామిరెడ్డి ,కోరే కృష్ణ ,కోరే సత్యనారాయణ మాజీ సర్పంచ్ కోరే వెంకటేశ్వర్లు, ఎస్ కే మీరా బలవంతం కృష్ణ, కండవలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు మతతత్వ బిజెపిని ఓడించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు సీతారాములు, నాయకులు దాసరి దానియేలు , కట్ల రంగారావు,దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్, పొదిలి హరినాథ్, బోళ్ల గంగారావు,గుగులోతు రాము మట్టూరి కృష్ణరావు, శీలం వెంకటరామిరెడ్డి, దర్జీ చెన్నారావు ,కట్ల సంతోష్, కట్ల నాగరాజు, పల్లపు కొండలు, పొట్లపల్లి శీను , ఎస్కే సైదా , ఎన్నో వెంకట కోటారెడ్డి, బండి వెంకటి ,శీలం చెన్నారెడ్డి , కారుమంచి జమాలయ్య,ఎస్ కే రఫీ పసుపులేటి, గుత్తా రామారావు,కోట ఎలీషా , శీలం నాగిరెడ్డి, కారుమంచి లచ్చులు తదితరులు పాల్గొన్నారు.



## హస్తం గుర్తుకే మీ ఓటు

### ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి

### బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 13న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్ధి రామసహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్దించారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్.గురువారం పట్టణంలోని పలు వార్డులలో ఎం.ఎల్.ఏ సుడిగాలి పర్యటన చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటి, ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అదేవిధంగా మూడు నెలలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరిచే అభివృద్ధి పథకాలను వివరించారు... సత్తుపల్లి నియోజకవర్గం నుండి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ అందించాలని కోరారు.

**బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లోకి**

కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులైన పట్టణంలోని నాలుగో వార్డ్ లోని సుమారు 60 కుటుంబాలు ఎంఎల్ఏ డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. పార్టీలోకి వచ్చిన వారిని ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతించారు.ఈ కార్యక్రమం లో పొంగులేటి శ్రీలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి గణేష్, వార్డు కౌన్సిలర్లు పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి, నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి అప్పారావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, మానుకోట ప్రసాద్, కమల్ పాషా ,పింగళి శామ్యూల్, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





## రాజ్యాంగాన్ని మారుస్తామని తప్పుడు ప్రచారం

### బడుగు బలహీనవర్గాలకు అండగా బిజెపి ప్రభుత్వం

### కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఖాయం

### కొప్పుల లక్ష్మీ నరసింహారావు

ఖమ్మం టూ టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 13 ఖమ్మం నగరం రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మూడవసారి బిజెపి గెలుపు ఖాయమని భారతీయ జనతా పార్టీ ఖమ్మం టూ టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు కొప్పుల లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై అధికార ప్రతిపక్ష పార్టీలు రాజ్యాంగాన్ని మారుస్తామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని దేశం అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ చేసిన పనులే దేశ ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మ రథం పడుతున్నారని నిస్వార్ధంగా ప్రజాసేవ చేసే పార్టీ బిజెపి అని మోడీకి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అనవసరపు రాధాంతాలు చేస్తున్నాయని మండిపడ్డారు మోదీ తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ప్రపంచ దేశాలు మోడీ పాలనను హర్షిస్తున్నాయని మద్యానికి డబ్బుకు ఆశపడి ప్రజలు అమ్ముడుపోకుండ ప్రజల కోసం పని చేస్తే అభ్యర్థినీ చూసి ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు బిజెపి అభ్యర్థి కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేస్తామని మోడీకి వస్తున్న ఆదరణ చూసి ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును అత్యంత మెజార్టీతో గెలిపించాలని కొప్పుల అన్నారు.

## మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన కేసీఆర్

### తెలంగాణలో మహిళలు బిఆర్ఎస్ కు ఓట్లు వేయరు

### టిఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ

### వాసిరెడ్డి భాస్కరరావు

**ఖమ్మం సూర్య బ్యూరో**



తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో టిఎన్టియుసి ఆర్గనైజేషన్ సెక్రటరీ వాసిరెడ్డి భాస్కరరావు మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజుల్లోనే ఆరు గ్యారంటీల్లో దాదాపు ఇచ్చిన పథకాలను హేళన చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ పదేపదే మాట్లాడుతూ మహిళకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టడం వలన బస్సుల్లో సిగలు పట్టుకొని తన్నుకుంటుండ్రు అని మహిళలను సులకన చేసి చిత్తశుద్ధి లేకుండా మాట్లాడడం తెలంగాణ మహిళ లోకాన్ని మొత్తాన్ని విమర్శించడమే అని ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే దాదాపు రెండు కోట్ల మంది మహిళలను అవమాన పరిచినట్లని బిఆర్ఎస్ కు తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క మహిళ ఓటు వేయరని అన్నారు. గత ఎన్నికల సమయంలో మహిళలతో ఓట్లు వేయించుకుని పదేళ్లుగా సీఎం పదవి అనుభవించి ఈ రాష్ట్ర మహిళల పట్ల గౌరవం ఇదేనా అని ఎద్దేవా చేశారు, కాంగ్రెస్ వచ్చింది కరెంటు కష్టాలు వచ్చాయని మాటిమాటికి కరెంటు పోతుందని ప్రచారంలో చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలకు హైదరాబాద్ పరిధి లోని కీసర డివిజనల్ డీఈ భాస్కరరావును సిఎండి ముషారఫ్ ను అరగంట కరెంటు అనుమతి లేకుండా నిలిపివేసినందుకు సస్పెన్షన్ చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఇలా ప్రభుత్వ పథకాలు ఏవి పెట్టినా సరే లేని లోపాలు చూపిస్తున్నారు కాని మీరు 10 సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్యం లేదు, ప్రతిపక్షం లేదు, ఎవరు ఎదురు తిరిగితే వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజల్ని కటకటాల పాలు చేసి ఇష్టారాజ్యంగా పరిపాలించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఎవరికి వారు భూకబ్జాలు దౌర్జన్యాలు అవినీతి అనకొండలా తయారై తెలంగాణను భ్రష్ట్ పట్టించారని అన్నారు.

## ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

### కుప్పెన కుంట్లలో మూకుమ్మడి రాజీనామాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఎన్నికల సమయంలో పెనుబల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలో మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కర్నాటి వీర భద్రారెడ్డి, ఎంపిటిసి, వార్డుమెంబర్లు తో పాటు 140 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావుకి అందజేశారు. గత 5 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పట్టిన అభివృద్ధికి ఆకర్షితులై పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కి పనిచేస్తామని ఒక ప్రకటన ద్వారా వారు తెలియజేశారు. మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి, శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ లు అనుమతిస్తే కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రాజీనామా లేఖలో వివరించారు.



## బ్యాంకు ఖాతా నుండి డబ్బులు డైవర్ట్

### అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎస్.బి.ఐ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి – సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రీకాంత్ నాయక్.



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

ఏన్కూరు మండలం ఎస్.బి.ఐ బ్యాంకు ఖాతా దారుల యొక్క వ్యక్తిగత ఖాతాల నుండి వినియోగదారులకు ఎటువంటి సమాచారం తెలియపరచకుండా మిస్ లీనియస్ సర్వీస్ క్రింద ఏన్కూర్ ఎస్. బి.ఐ మేనేజర్ డబ్బులను జమ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై మేనేజర్ ని వివరణ అడిగినందుకుగాను సరియైన సమాధానం ఇవ్వకుండా వారితో దురుసుగా వ్యవహరించి అవమానపరిచారని, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రీకాంత్ నాయక్ గురువారం ఖమ్మం రీజనల్ మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. కాస్తో కూస్తో చదువుకున్న వారితోనే ఈ విధంగా ప్రవర్తిస్తే ఇంకా సామాన్యుల పరిస్థితి దుర్భరమని ఆయన తెలిపారు. అధికశాతం గ్రామస్తులకు లావాదేవీలకు సంబంధించిన విషయాలపై అవగాహన ఉండకపోవటంతో వినియోగదారుల ఖాతాల నుండి ఎంతవరకు డబ్బులను జమ చేస్తున్నారనే విషయం ప్రశ్నార్ధకంగా మారిందని తెలిపారు. అడిగే వారు లేకపోతే ఎంతకైనా తెగిస్తారా అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా నాయకులు ధరావత్ రాందాస్ నాయక్, బానోత్ ఉపేందర్ నాయక్, బోడ సాయి నాయక్, బానోత్ శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమీషనర్ షఫీ ఉల్లా గురువారం జిల్లాలో పర్యటించి, ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన కొణిజర్ల మండలం చిన్న గోపతి, పెద్ద మునగాల గ్రామపంచాయితీల నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్నా చెరువుల పూడికతీత పనులను పర్యవేక్షించి, కూలీలతో మాట్లాడారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామపంచాయితీ నందు నర్సరీ పనులను తనిఖీ చేశారు. ఎర్రుపాలెం మండల కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులుతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం మండలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కొరకు ఎంపిక చేసిన ప్లాస్టిక్ వెస్ట్ మెనేజ్మెంట్ యూనిట్ బిల్డింగ్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ ఆర్. సన్యాసయ్య, అదనపు డిఆర్డీఓ (ఇజిఎస్) బి. శిరిష, ఏపిడి సి. హెచ్. శ్రీనివాసరావు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, ఇ.జి.యస్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పాదచారి వద్ద గంజాయిని పట్టుకున్న ఎస్సై కె. వెంకటేష్

### పోలీసుల అదుపులో నిందితుడు

### 4 కేజీల 40 గ్రాములు గంజాయి స్వాధీనం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**

గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని వియ్యం బంజర పోలీసులు అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎస్సై కే వెంకటేష్ తన సిబ్బందితో హెచ్.పీ పెట్రోల్ బంక్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా లంకపల్లి గ్రామానికి చెందిన బోయిన వెంకటరమణ అనే వ్యక్తిని నడుచుకుంటూ వెళుతుండగా అనుమానంతో తనిఖీ చేయడంతో అతని వద్ద కవర్లో 4 కేజీల 40 గ్రాములు గంజాయిని గుర్తించి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి ఎస్సై కె. వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.

## ఉపాధి కూలీలకు బిస్కెట్, కూల్ డ్రింక్స్ పంపిణి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకుల వివాహ వార్షికోత్సవం అభిమానులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు యలమర్తి శ్రీనివాసరావు, లలితల 40 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు బిస్కెట్ పాకెట్ లు, కూల్ డ్రింక్ బాటిల్ లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా యలమర్తి శ్రీనివాసులు దంపతులకు ఉపాధి హామీ కూలీలు ధన్యవాదాలు తెలుపుతూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. పలువురు రామచంద్రరావు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొని యలమర్తి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యలమర్తి రాంబాబు, తడికమళ్ళ జయరావు, మరకాల రాంబాబు, గార్లపాటి పిచ్చియ్య, మరకాల వెంకి సింగిశాల నాగయ్య, చిన్నం ఆదినారాయణ, పరిగడుపు రాములు, వాసం వంశీ, సింగిశాల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## నన్ను ఆశీర్వదించండి మీ సమస్యలు నేను తీరుస్తా : నామా

మహిళ స్విమ్మర్స్ సమస్యలను పలుమార్లు జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి స్పందన లేదు......

సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి

ఎన్నికల ప్రచారంలో భాగంగా సిమ్మర్,వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరావు







**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరావు కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా గురువారం ఉదయం కట్టమైసమ్మ చెరువు వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా స్విమ్మర్స్,వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలవడానికి వచ్చి వారి అమూల్యమైన ఓటును కారు గుర్తు పైన వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంగా నాగిరెడ్డి సిమర్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్య గురించి మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరం నుండి ఎంతోమంది చిన్నారులు, మహిళలు స్విమ్మింగ్ నేర్చుకుంటూ వేరే ప్రాంతాలలో బహుమతులు సాధించి మధిరకు పేరు ప్రఖ్యాతులు ఇచ్చారని అటువంటి స్విమ్మింగ్ అసోసియేషన్ ఎటువంటి నిధులు లేకపోయినప్పటికీ మా సభ్యులందరం కలిసి దినదిన అభివృద్ధి చేసుకుంటున్నామని అందులో భాగంగా మహిళా స్విమ్మర్స్ దుస్తులు మార్చుకునేందుకు రూమ్స్ ఏర్పాటు చేసి వాటిని ఉపయోగించుకునే విధంగా నాకు సహకరించలేదని ఈ సమస్యపై జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు పలుమార్లు విన్నవించుకున్న సమస్య పై ఎటువంటి స్పందన రాలేదని మీరైనా ప్రత్యేక దృష్టి సాధించి సమస్యను పరిష్కరించి మహిళలు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. మీ సమస్యలను నా దృష్టికి తీసుకురండి నేను గెలుపొందిన తర్వాత ఈ సమస్యను పరిష్కరిస్తానని రామా నాగేశ్వరావు హామీ ఇచ్చిచారు. అనంతరం నాగేశ్వరరావును స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు.

## నిరుపేద"వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యం లో డాక్టర్ కాపా మురళీకృష్ణ మరియు ఉంద్రు శ్యామ్ బాబు గార్ల ఆర్థిక సహాయం తో వైరా కి చెందిన రాజు హార్ట్ కు సంబంధించిన వ్యాధి తో బాధపడుతున్న రాజు కు వైద్య ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు అందించారు .ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు వైద్య ఖర్చులకు సహాయం అందించాము అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జీయంటీ. కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు,ఆర్సీ.లగడపాటిప్రభాకరరావు , తోటకూర శ్రీకాంత్ , గంగవరపు కిషన్ , వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.




# ఆగేనా రేషన్ బియ్యం అక్రమ రవాణా

బోర్డర్ చెక్ పోస్ట్ తనిఖీలు జరుగుతున్న వెనకడుగు వేయని అక్రమ వ్యాపారులు

ద్వి,త్రిచక్ర వాహనాల ద్వారా డంపింగ్ ,అర్ధరాత్రి అంద్రాకు లోడింగ్

పట్టుబడితే పెద్దలకు ఫోన్లు

మా వెనుక నాయకులున్నారంటూ చాట్టింపు

పేరున్న నాయకుల పేర్లతో అక్రమ వ్యాపారం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**




రేషన్ బియ్యం అక్రమ రవా ణా యథేచ్ఛగా సాగుతోంది. ఫిర్యాదులు వస్తే తప్ప అధికారులు స్పందించడం లేదు. స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతుండగా జిల్లా కేంద్రం నుంచి టాస్క్ ఫోర్స్ అధికారులు నిఘా పెట్టి దాడులు జరిపితే తప్ప పెద్ద ఎత్తున పట్టుబడిన దాఖలాలు కనిపించటం లేదు.పెట్టిన పెట్టుబడికి గంటల వ్యవధిలోనే రెట్టింపు ఆదాయం లభిస్తుండడంతో రేషన్ బి య్యం అక్రమ రవాణా వైపు చూసే వ్యాపారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది.పట్టణ , రూరల్ ప్రాంతాల నుండి రేషన్బియ్యం పెద్ద ఎత్తున్న చోటా ,మోటా వ్యాపారులు పేదల నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు.కొందరు అక్రమ వ్యాపారులు రేషన్కార్డుల దారుల నుంచి నేరుగా బి య్యం సేకరించి వాటిని అంద్రాకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సత్తుపల్లి,వేంసూరు,కల్లూరు,పెనుబల్లి మండలాల నుండి అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వీరాజిల్లుతుంది.అంతేకాకుండా పట్టణంలోని కొన్ని రైస్ రైస్మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని ఇత ర బియ్యంతో కలిపి కొత్త సంచుల్లో ప్యాకింగ్ చేసి దు కాణదారులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లుగా కూడా ప్రజలు ఆరోపిస్తున్నారు. రైస్ మిల్లులు,అక్రమ వ్యాపారులు సగటున ప్రతినెలా రూ.కోట్లలో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం చేస్తున్నట్లుగా ప్రచారం సాగుతుంది. పెట్టుబడి పోను సుమారు రూ.కోటి మేర లాభాలు వస్తున్నట్లు మాజీ వ్యాపారులు చెప్పటం విశేషం. కిలో రూ.15 నుంచి రూ.18 కి కొనుగోలు చేసి ఆంధ్రా వ్యాపారులకు కిలో రూ.5 లాభం తీసుకుని అమ్ముతున్నట్లు సమాచారం.అనంతరం రాష్ట్ర సరిహద్దులు దాటించి కిలో రూ.35 నుంచి రూ.40 వరకు హెూల్సేల్గా అమ్ముతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మామూళ్లు, రవాణా ఖర్చులు పోను రూపాయికి రూపాయి లాభం వస్తుండడంతో వ్యాపారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది.పెరుగుతున్న వ్యాపారులకు కొంతమంది ఆంధ్రా వ్యాపారులు అడ్వాన్స్ గా డబ్బులు,సంచులు అందించి మరి ప్రోత్సహిస్తున్నారని, ఇలా కొంతమందికే అడ్వాన్స్ ఇస్తుండటంతో వారిలో వారికి గొడవలు జరిగి విషయం బయటకు పొక్కుతుంది. వాహనాలు పట్టుబడితే అధికారంలో ఉన్న నాయకుల పేర్లు చెప్పి తప్పించుకోవటం లేదా ఎంతో కొంత సమర్పించి తప్పించుకోవటం చేస్తున్నారనే అపవాదు లేకపోలేదు.

మా వెనుక ఫలానా నాయకులున్నారు మీకేం కాదు అంతా వారు చూసుకుంటారు మీరు సరుకు ఇవ్వండి అని చోటా ,మోటా వ్యాపారులకు దైర్యం చెపుతున్నట్లు కూడా చోటా వ్యాపారులు భహిరంగంగానే చెప్తున్నారు.ఈ నేపద్యంలో పట్టుబడినా కేసులు ఉండవన్న భావనతో నియోజకవర్గంలోని చోటా ,మోటా వ్యాపారులు స్థానికంగానే అమ్ముతున్నట్లు తె లిసింది. రెవెన్యూ, పోలీసు శాఖలకు చెందిన అధికారులు ఎన్నికల షెడ్యూల్డ్ తో బిజీగా ఉండటంతో ఇదే అదునుగా భావించిన వ్యాపారులు దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకునే పనిలో పడ్డారు.పలు శాఖలలో స్మగ్లర్లుకు ఇన్ఫార్మర్లు కూడా ఉన్నట్లు వినికిడి, సమాచారం అందించిన క్షణాల్లోనే సదరు అక్రమ వ్యాపారులకు చేరవేసి, వారు నెల,నెల ఇచ్చే అమ్యామ్యాలకు తలొంచటం చేస్తున్నారని ప్రజలు నుండి వస్తున్న ఆరోపణలు. అటు రాజకీయ నాయకుల పేర్లతో ,ఇటు అధికారుల అండ ఉందనేలా హెచ్చరికలతో అక్రమార్కులు అడ్డదారుల్లో కోట్లు కూడవెడుతున్నారు.ప్రజలు మాత్రం ఆగేనా రేషన్ బియ్యం అక్రమ రవాణా అని పెదవి విరుస్తున్నారు.

# మోడీ మూడోసారి ప్రధాని అవటం ఖాయం

## మధిర స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



దేశమంతా ఖమ్మంలో బీజేపీ గెలుస్తుందని, ఖమ్మం వైపు చూస్తుందని, దేశంలో మూడోసారి కూడా ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడబోతుందని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. గురువారం స్థానిక తెలుగు తల్లి విగ్రహం వద్ద మధిర నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ ప్రజలను నాయకులు ఒక్కసారి కానీ రెండు సార్లు కానీ మోసం చేస్తారు కానీ ప్రతి సారి మోసం చేయలేరని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశం అగ్రగామిగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎండిపోయిన, చెదలు పట్టిన చెట్టు వంటిదని ఎద్దేవా చేశారు. గత కొన్నేళ్లుగా ఖమ్మానికి ఎదైనా మంచి కాలేజీ కానీ, పరిశ్రమలు కానీ వచ్చాయా అని అన్నారు. వేల ఎకరాల్లో మిర్చి పండుతున్నా పరిశ్రమలు నెలకొల్పలేదన్నారు. మధుర నియోజకవర్గ యువకుల్లో మంచి మేధావులు ఉన్నారని, వారికి ప్రాధాన్యత ఇచ్చారా అని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటు వేసి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలవాలని కోరారు. నరేంద్ర మోడీ ఓ విజన్ ఉన్న నాయకుడని, ఖమ్మం జిల్లాలో బీజేపీని గెలిపిస్తే గత పది సంవత్సరాల అభివృద్ధి కంటే రెట్టింపు అభివృద్ధి చేసి చూపుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ల వారు ఓట్లకు వస్తే రైతు రుణమాఫీ ఎక్కడ అని నిలదీయాలని సూచించారు. మధిరలో కొన్ని ముఖ్యమైన రైళ్లు ఆగట్లేదని అలాంటి సమస్యలు నన్ను గెలిపిస్తే తీరుస్తానన్నారు.మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఓటు కు నోటు తీసుకోకుండా పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రాంత బిడ్డగా మీలో ఒకడిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిజెపి మిత్ర పక్షమైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ముందుకు పోతుందని జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ నాయకత్వానికి ఓటు వేసి తాండ వినోద రావని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బీజేపీ బిజెపి పట్టణ మండల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, తెలుగుదేశం పార్టీ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు





# దేశం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షణకు, ప్రజా పాలనకు... కేంద్రంలో కాంగ్రెస్ అవసరం

### -అవినీతి, అక్రమాలు ,మతోన్మాదం , విభజన, విచ్ఛిన్నకర కుట్రలు ,కుతంత్రాల బీజేపీ కు బుద్ధి చెప్పాలి

### -మైనార్టీలే కాదూ ఎస్సీ , ఎస్టీ , ఓబీసీ లంతా సంఘటితంగా ... తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి





**ఖమ్మం మే 9 : సూర్యమేజర్ న్యూస్:ః**

మన దేశం ,మన రాజ్యాంగం , మన ప్రజాస్వామ్యం పరిరక్షణకు , ప్రజాపాలనకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవసరం ఎంతో ఉందని , అనేక అవినీతి , అక్రమాలు ప్రతి సందర్భంగా మతోన్మాద చర్యలు , విభజన , విచ్ఛిన్నతర కుట్రలు, కుతంత్రాలు గత పది ఏళ్ల నుండి అమలు చేస్తున్న బిజెపికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని , ప్రస్తుతం ఈనెల 13న జరగనున్న లోక్ సభ పోలింగ్ లో కేవలం ముస్లిం మైనార్టీలే కాకుండా ఎస్సీ, ఎస్టీ , ఓ బి సి లంతా సంఘటితంగా తప్పనిసరిగా , తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జమియత్ ఉలేమా ఏ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మి , ముఫ్తీ జలాలుద్దీన్ , ప్రముఖ విద్యావేత్త న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ మాట్లాడుతూ పిలుపు ఇచ్చారు. గత పది సంవత్సరాల కాలం నుండి మనదేశంలో ఎలాంటి ఆరాచకత్వం , మతోన్మాదం , విభజన , విచ్ఛిన్నకర కుట్రలు , కుతంత్రాలు రాజ్యమేలుతూ వచ్చాయో అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. మరోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో వస్తే రాజ్యాంగాని కే కాకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తికి రాజ్యాంగబద్ధంగా సక్రమించిన రిజర్వేషన్ లూ ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను కొట్టి పెద్దలకు సంపదను దోచి పెడుతూ , అసమానతలను సృష్టించడమే కాకుండా ప్రశ్నించిన వారిపై ఈ డి , సి బి ఐ , ఇన్కమ్ టాక్స్ వంటి రాజ్యాంగ స్వతంత్ర సంస్థలను విని యోగిస్తున్న తీరు , ఎలక్ట్రో రల్ బాండ్ల పేరుతో ప్రపంచంలోనే అతి పెద్ద అవినీతికి పాల్పడి , దేశ ప్రజలకు ద్రోహం చేస్తున్న కేంద్రంలోని అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అసమానతల ఫలితంగా దేశంలో కటిక పేదరికం పెరుగు తోందని , నిరుద్యోగం ప్రబలి , అధిక ధరలు ఆకాశాన్ని అంటుకొని సామాన్య మానవులు జీవించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థను సైతం ప్రభావిత పరిచే కేంద్ర అధికార పార్టీ వైఖరి ఎండకట్టాల్సిన అవసరం మేధావులు , ప్రజాస్వామ్యకవాదులు పైనే కాకుండా సామాన్య పౌరులుగా మన అందరి పైన ఉందని తెలిపారు. ఎన్నికలు ఎంతో చారిత్రక మైనవని , ఈ ఎన్నికలలో ముస్లిం మైనార్టీలు 100 కూ 100 శాతం తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని , ఒక ఓటు చరిత్రగతిని మారుస్తుందని పేర్కొన్నారు. జమియత్ ఉలేమా ఏ హింద్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ సమావేశాన్ని తలా పెట్టామన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామం లో జమియత్ ఉలేమా ఏ హింద్ త్యాగనిరతి , బలిదానాల చరిత్ర సువర్ణ అక్షరాలతో లిక్కించబడిందన్నారు. దేశంలో మతసామరస్యం , దేశ సమైక్యత , సమగ్రత కోసం జమియత్ ఉలేమా ఏ హింద్ పాటు పడుతూ వస్తోందన్నారు. ఆ గురుతల బాధ్యత తోనే దేశం , రాజ్యాంగం , ప్రజాస్వామ్యం పరిరక్షణతో పాటు ప్రజాపాలన కోసం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి ఘనవిజయం అందించాలని కోరుతున్నామన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా కేవలం ముస్లిం మైనార్టీలు మాత్రమే కాకుండా ఎస్సీ , ఎస్టీ , ఓబీసీలు అత్యధిక సంఖ్యలో నూటికి నూరుపాళ్ళు తమ ఓటు హక్కును వినియోగించుకొని దేశానికి ప్రమాద కరంగా పరిణ మించి , మరోసారి ఎన్నికలు లేకుండా చేయాలని అనుకుంటున్నా బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జమియత్ ఉలేమా ఏ హింద్ జిల్లా ఉపాధ్యక్షులు మౌలానా ముజాహిద్ , మౌలానా అబ్దుల్ సత్తార్ ఖాస్మీ , మౌలానా అబ్దుల్ ఘని, ముఫ్టి అబ్దుల్ రౌఫ్ , హాఫీజ్ జమీల్ అహ్మద్ , హాఫీజ్ జక్కి ఉల్లా , మౌలానా అబ్దుల్ అలీమ్ అతర్ , ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం

### -సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం.



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**

బిజెపిని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం అని సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం వైరా మండలం పరిధిలోని లక్ష్మీపురం, సిరిపురం, పూసలపాడు, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, దాచాపురం, ఖానాపురం, గన్నవరం, కొండకొడిమ, రెబ్బవరం తదితర గ్రామాల్లో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావుతో కలిసి విస్తృతంగా పర్యటించి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. దేశాన్ని సర్వనాశనం చేసిన బిజెపిని గద్ద దించడమే లక్ష్యంగా ఇండియా కూటమి కృషి చేస్తుందని, కూటమీకి మద్దతుగా ప్రజలు ఓట్లేసి కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలో రావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. వ్యవసాయంగాన్ని దివాలా తీపించి, నిరుద్యోగాన్ని పెంచి మహిళలకు రక్షణ లేకుండా, రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని ఓడించడానికి అన్ని శక్తులు కలిసి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విప్పలమడక మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, కొల్ల వెంకటేశ్వరరావు, దేవభక్తిని అర్జున్ రావు, వీరభద్రం, నల్లమల్ల కోటేశ్వరరావు, బొమ్మిడాల ముత్తయ్య, బాణాల శ్రీనివాసరావు, బాణాల కృష్ణమాచారి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీమియా, ఎంపీటీసీ సభ్యురాలు మాగంటి సుందరమ్మ, మాగంటి తిరుమలరావు, శీలం వెంకటరెడ్డి, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, జక్రిపోతుల పుష్పరాజ్యం, తుము సుధాకర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను తగలబెట్టకూడదు...

### -రైతులకు అవగాహన కల్పించిన మండలవ్యవసాయ శాఖ అధికారి రామదుగు వాణి......



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో రైతులకు మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమం మరియు క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామదుగు వాణి మాట్లాడుతూ ఈ వేసవికాలం మట్టి నమూనా సేకరణకు అనుకూలమైనదని, మట్టి నమూనాను చెట్ల కింద కానీ గట్ల దగ్గర కానీ సేకరించకూడదని, క్వార్టరింగ్ పద్ధతిలో మట్టి నమూనా ఏ విధంగా సేకరించాలి మరియు దాని ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా మండలం లో అక్కడక్కడ వరి పంట అవశేషాలను తగలబెట్టడం గమనించడం జరిగిందనీ,ఈ విధంగా చేయడం వల్ల భూమి పై పొరలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని సేంద్రియ కర్బనం దెబ్బతింటుందని, నేల యొక్క భౌతిక స్థితి పాడవుతుందని తెలియజ శారు. కావున రైతులందరూ పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం మేలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకన్ గూడెం ఏఈఓ సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి

### -ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం బొట్టు తిలకం దిద్ది విస్తృత ప్రచారం





**ఖమ్మం మే 9 : సూర్యమేజర్ న్యూస్:ః**

మే 9 ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం 41వ డివిజన్ లో మియా బాయ్ చెరుకూరి వీరభద్రం, సాదుబాయ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి హారతులు ఇస్తూ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రచారం చేస్తున్న41 డివిజన్ బూత్ మహిళా అధ్యక్షురాలు కాంపాటి మౌనిక మాట్లాడుతూ మన ప్రియతమ నేత రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు రానున్న కాలం లో 57 డివిజన్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు అమలు చేస్తారని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తులం బంగారం 200 యూనిట్ల కరెంటు ఉచితం గా మహిళలకు పింఛన్లు 2500 గ్యాస్ 500 కు ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉన్న వాళ్లకు మూడు నుండి ఐదు లక్షల వరకు లోన్లు ఇంకా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తారని మాట్లాడుతూ తెలియ చేస్తున్నారో ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు నరేష్ 41వ డివిజన్ బూత్ జనరల్ సెక్రెటరీ గంటల వినోద్ దొర, మహిళ జనరల్ సెక్రెటరీ కారుమంచి సుక్కమ్మ, మహిళ ప్రచార కార్యదర్శి హబెద బీ, రమాదేవి గౌడ్, పెనుగురు వెంకటమ్మ, చిత్రం ప్రసాద్, చన్నీళ్ల నాగరాజ్, అక్బర్ సాహెబ్, అజిద్ టంబుల్ పెద్ద అబీద చిన్న అబీద గంటల రమాదేవి, దుర్గ భవాని, సీతమ్మ, జయమ్మ, చిత్రం వెంకటమ్మ సుశీల సుజాత, మాధవి, కుక్కల నరసింహారావు, రాణి, ములకలపల్లి కృష్ణ, యాకోబ్ నరేష్, కుక్కల కృష్ణ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(మే09): మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ ద్వారా పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు గురువారం బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు మండు టెండలలో ఉపాధి హామీ పని చేస్తున్న సుమారు 150 మందికి, పని ప్రదేశం వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరావు కారు గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరసాని రాజు,నాయకులు వేల్పుల ఆనందరావు, సంగోజు రవి, పడతకముడి శ్రీకాంత్,భూక్యా. పడిత్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరికాయలపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే వివాహ వార్షికోత్సవం...



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి మే9 )వైరా ఎమ్మె ల్యే మాలోత్ రాం దాస్‌నాయక్ వివాహ వార్షికోత్సవాన్ని గురువారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు బోడ సేట్‌రాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంపిణి చేసి సందడి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై అభిమానంను ఇదే విధంగా ఉండేలా మసలు కుంటానని తెలిపారు.ఈకార్యక్రమంలో వైరా నియోకవర్గ ఇంచార్జీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, నాయకులు పగడాల మంజుల,మేదరి వీరప్రతాఫ్,బోడా సెట్‌రాం,మేదరి రాజా, షఫీ, రెడ్డిబోయిన జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీ జే పీ అభ్యర్థి పక్కా లోకల్

### – వినోద్ రావు గెలుపుతోనే ఖమ్మం అభివృద్ధి



ఖమ్మం మే 9 : సూర్య మేజర్ న్యూస్

భారతీయ జనతా పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పక్కా లోకల్ అని , వినోద రావు గెలుపుతోనే ఖమ్మం అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ ... గురువారం 57 వ డివిజన్ లో డివిజన్ ఇంచార్జి రుద్రగాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి , ఓట్లను అభ్యర్థించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ మాజీ కన్వీనర్ మేకల నాగేందర్ , యుగెందర్, సాయి, ఉపేందర్, అఖిల్ , బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించండి...

### –వేములకొండ రమేష్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...



ఇండియా కూటమి అభ్యర్థి గా ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం.రఘురాం రెడ్డి కి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వేములకొండ.రమేష్,గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బాణోత్.భారత్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ఇండియా కూటమి అభ్యర్థి గెలుపుకోసం మండలంలోని దిద్దుపూడి, చిన్నమునగల గ్రామాలలో విస్తృత పర్యటన చేసి కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వేములకొండ రమేష్ మాట్లాడుతూ....దేశంలో బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగులను, రైతులను కార్మికులను,మోసం చేయడం జరిగింది బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు,నల్ల కుబేరుల డబ్బును పేదల ఖాతాలో లక్షల జమ చేసి లక్షధికారులను చేస్తానని చెప్పిన మోదీ దేశ ప్రజలను మోసం చేశారన్నారు.తెలంగాణ లో పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ గొల్ల కురుమలకు గొర్రెల యూనిట్లు,రైతులకు ఒకే సారి లక్ష ఋణమాపి చేస్తానని చెప్పిన కేసీఆర్ 30 శాతం ఋణమాపి కాలేక అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నల్ల చట్టపి రైతులు వ్యతిరేకంగా చేస్తే ఢిల్లీ నడి రోడ్డు మీద రైతులను లాఠీచార్జ కార్లతో రైతులను తొక్కించడం లాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడ్డారన్నారు.కులమత విభేదాలను సృష్టించి దేశంలో ఐక్యమత్యాన్ని దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి నిరుద్యోగులకు రైతులకు కార్మికులకు న్యాయం చేసేటువంటి ఇండియా కూటమి నీ అధికారంలోకి తీసుకురావాలని ఇండియా కూటమి సిపిఐ, సిపిఎం బలపరిచిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి నీ గెలిపించగలరని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ సొసైటీ డైరెక్టర్ పాపగంటి సుదర్శన్ సిపిఐ నాయకులు మాచర్ల నాగభూషణం కొత్తపల్లి నాగయ్య, నాగారపు వెంకటయ్య పురం రాంబాబు, పాపగంటి సాయి, పాల్గొన్నారు.

### ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, హస్తం గుర్తుకే ఓటేసి

# పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించండి

### –డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ తెచ్చి పెట్టిన మనమంతా, పార్లమెంటు ఎన్నికలలో కూడా హస్తం గుర్తుకు ఓటు వేసి, ఇందిరమ్మ రాజ్యమును మళ్లీ తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని, పోరికబలరాం నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయవలసిందిగా డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.. పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండారెడ్డి చెరువు, రాయగూడెం, చాకిరేవు కుంట మరియు ఇతర ప్రాంతాల వద్ద ఉపాధి హామీ పథకం కింద పనిచేయుచున్న ఉపాధి హామీ కూలీలను మల్లి బాబు యాదవ్ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలిసి హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. మనదేశంలో మొదటిసారిగా ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, 108 ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రూపాయికి కిలో బియ్యం, 60 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణం, లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని, ఈరోజు ఉపాధి హామీ పనికి కనీసం 400 రూపాయలు పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు ఏదైతే హామీలు ఇచ్చారో ముఖ్యంగా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల లోపు ఫ్రీగా కరెంటు, రైతులకు ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయలు లాంటి పథకాలు గతంలో ఎవరూ చేయని విధంగా కాంగ్రెస్ మాత్రమే చేస్తుందని, పేరుకే గొప్పలు చెప్పుకొని ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ ను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూరి భద్రయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు,బానోత్ నరసింహా నాయక్, ధరావత్ అనురాధ, పాటిబండ్ల ప్రసాద్, వేముల బుచ్చాలు, చల్ల నాగేశ్వరరావు దొడ్ల నాగేశ్వరరావు, బత్తుల వీరబాబు పల్లె ఉపేందర్ దేరంగుల తిరపయ్య మేకల మల్లికార్జునరావు, తురక బిక్షం రాయల నాగ శంకర్ రాయల వెంకన్న, లక్ష్మీన ర్స్, మరియు ఉపాధి హామీ కూలీలు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నామా గెలుపుకు గ్రామ.. గ్రామాన బీఆర్ఎస్ ప్రచారం..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే9 )బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులుకారేపల్లి మండలంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.గురువారం విశ్వనాథపల్లి, దుబ్బతండా, మేకలతండా గ్రామాల్లో ప్రచారం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎంపీ నామా చేసిన అభివృద్ధి, అమలు చేయని కాంగ్రెస్ గ్యారంటీలపై కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగించారు. ఈసందర్భంగా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌లు మాట్లాడుతూ నామా గెలుపు తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. జిల్లా సమస్యలపై పట్టున్న నేత నామా అని అయన గెలుపు జిల్లా అభివృద్ధికి అవసరమన్నారు.ఈకార్యక్రమంలో వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, నాయకులు అంగోత్ మత్రు, భూక్యా కోటేశ్వరరావు, గుగులోత్ కుమార్, అంగోత్ శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

# ఎంపీ గా రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**-కాంగ్రెస్ పార్టీకే మైనార్టీల పూర్తి మద్దతు**

**-మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా పిలుపునిచ్చారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల మైనార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ ల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలు చేసి చూపించారని చెప్పారు. మిగిలిన గ్యారెంటీ లను ఎన్నికల కోడ్ అనంతరం అమలు చేస్తుందని అన్నారు. మతం పేరుతో, కులం పేరుతో బిజెపి పార్టీ రాజకీయాలు చేస్తుందని అన్నారు. ముస్లిం పట్ల నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని, కాబట్టి దేశంలో బిజెపి మరోసారి రాకుండా ఉండాలంటే బిజెపి పార్టీ ని చిత్తు చిత్తుగా ఓడించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని మతాల, కులాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అహ్మద్, రాజామొహ్మద్, జాఫర్, మహబూబ్, సుభాన్, మదార్, యాఖుబ్, మైబెల్లి, యాసిన్, మజీద్, సోందు, రసూల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ యాదవుల అభివృద్ధి జరగాలంటే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలి

**- డిసిసిబి డైరెక్టర్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్**

**-సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం యాదవ్**



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

కురుమ యాదవులను గొర్రెల సంఘాలుగా గుర్తించి, ఫెడరేషన్ ఏర్పాటు చేసి, ఎన్సిడిసి స్కీం ద్వారా రుణాలు మంజూరు చేసింది, ప్రతి గొర్రెకు బీమా సౌకర్యం కల్పించింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఎక్స్ గ్రేషియా ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వమే నని, గత పది సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ కురుమ యాదవులను నమ్మించి మోసం చేయడం జరిగిందని, కురుమ యాదవులు చెందాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి, ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సిపిఎం ముదిగొండ మండల పార్టీ కార్యదర్శి బట్టు పురుషోత్తం పిలుపునిచ్చారు. ఈరోజు ముదిగొండ మండలం కురుమ యాదవ సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరంగా మారిన మతోన్మాద బిజెపి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అరాచకం ను ఎండగట్టాలంటే, ఇండియా కూటమిలోని కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని, అభిప్రాయం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ బిజెపికి బీ టీమ్ గా వ్యవహరిస్తుందని, ఇప్పుడిప్పుడే ఒక తాటిపైకి వస్తున్న బీసీ కులాలను విభజించు పాలించు విధానంతో కెసిఆర్ కులాల మధ్య చిచ్చు పెట్టాడని, ముఖ్యంగా ఎంతో చైతన్యవంతమైన మన ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా, ఐక్యంగాఉన్న యాదవ సంఘంలో చీలికలు తెచ్చి, ప్రయోజనం పొందు దామనుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో ఘోర పరాజయం చూసిందని, విమర్శించారు. తెలంగాణ రాకముందు కమ్యూనిస్టుల ఎజెండాయే మా అజెండా అని నమ్మబలికి ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుగా మోసం చేయటం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎన్సిడిసి పథకం ద్వారా 5000 కోట్ల రూపాయలు తెచ్చి, ఎస్ ఆర్ డి పి స్కీం కు మళ్లించి తెలంగాణలో 50 లక్షల మంది ఉన్న కురుమ యాదవ జనాభాలో కేవలం మూడు లక్షల మందికి ఇచ్చి, అధికార పార్టీ రాజకీయ నాయకుల దళారీలు కుమ్మక్కై ఏ విధంగా మోసం చేయబడ్డామో మనందరికీ తెలుసు అని, మాట తప్పుని మన కులానికి మచ్చ తెచ్చి పెట్టిన కెసిఆర్ ను ఎట్టి పరిస్థితులలో నమ్మవద్దని, మళ్లీ కురుమ యాదవుల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని, బిజెపి గెలిస్తే భారతదేశం పెను ప్రమాదంలో పడనున్నదని, ప్రజాస్వామ్యం ఖూనీ, పెద్ద నోట్ల రద్దు, రాఫెల్ కుంభకోణం, పెరిగిన పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు దేశాన్ని అగాధంలోకి నెట్టి వేస్తుందని, అలాంటి బిజెపి ను, బిజెపికి సహకరిస్తున్న బి ఆర్ ఎస్ ను ఓడించికాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోపోతురాజు పురుషోత్తం, వాకదాని కన్నయ్య, కొట్టే శ్రీనివాసరావు, మీగడ శ్రీనివాసరావు, కంచ గట్టు రవి, కాంసాని రవి కాం సాని అచ్చయ్య, బట్టు రాజు అమరబోయిన నరేష్ అమరబోయిన చంద్రయ్య, చెన్ను అంజయ్య, చిలకల రామకృష్ణ, చిర్రా లింగయ్య చిలకల కొండయ్య, మెట్టల గురవయ్య మాదాల శ్రీను, మరియు సిపిఎం సానుభూతిపరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం

**-కాంగ్రెస్ పార్టీ విజయం ఆపడం ఎవరికి సాధ్యం కాదు, -జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంజిని**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రాఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేలకొండపల్లి పట్టణంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ విస్తృతంగా ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదని, ప్రజలు కాంగ్రెస్ పక్షానే ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డిని ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పగిడికత్తుల సుదర్శన్, సోమనబోయిన సాయి నవీన్ యాదవ్, కోడిరెక్కల వినోద్, కోడి రెక్కల శ్రీకాంత్, మామిడి శీను, కుమ్మరి కుంట్ల మోహన్, నంద్యాల కార్తీక్, యువజన నాయకుడు కడియాల నరేష్, ఆదిత్య చారి, సమ్మెట శివ గణేష్, రోషన్, జర్రిపోతుల బాబి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ జిల్లా నాయకులు కొండడాల కరుణాకర్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ పని చేస్తుందని ఆ పార్టీ జిల్లా నాయకులు కొండడాల కరుణాకర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.... కాంగ్రెస్ ను గద్దె దించేందుకు బీజేపీ, టీడీపీ సమిష్టిగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద రావు భారీ మెజార్టీతో విజయం సాధించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పై నమ్మకం కోల్పోయారని అన్నారు. బీజేపీ-టీడీపీ కూటమి ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలంటే బీజేపీ కి ఓటు వేయాలని కోరారు. టీడీపీ సంపూర్ణ మద్దతు ఉన్నట్లు ప్రకటించారు. శుక్రవారం నేలకొండపల్లి లో జరిగే అభ్యర్థి వినోద్ రావు రోడ్ షో ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ-టీడీపీ కూటమి నాయకులు కనగాల వెంకట్రామయ్య, మేకల సంతోష్ రెడ్డి, ఆరికట్ల కొండలరావు, మన్నె కృష్ణారావు, పాగార్తి సుధాకర్, హనుమంతరావు, షేక్ షర్ఫుద్దీన్, రామకృష్ణ, రాధాకృష్ణ, పి సూరిబాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి



**సూర్య మేజర్ న్యూస్**

సీపీఐ పార్టీ ఆధ్వర్యం లో రఘురామ రెడ్డి గెలుపు ఆకాంక్షిస్తూ 51వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు పోటు. కళావతి అలాగే ఎ. ఐ. టు. సి జిల్లా ఉప అధ్యక్షులు సీత మహాలక్ష్మి మాట్లాడుతూ దేశం లో ఇండియా కూటమి ని గెలిపించాలని బీజేపీ నీ ఓడించాలని మోడీ ఓటమి భయం తొ మత ద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయం లొ కి రాముడిని తీసుకొస్తున్నాడు అని భారత దేశం కుల మతలకి అతీతయంగా వున్న మన భారత దేశాన్ని మోడీ రెచ్చగొడుతూ మాట్లాడుతున్నాడు ప్రజలు గమనించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు జాల. నరసింహరావు, జాల. శ్రీను మహిళా సంఘం నాయకులు జాల. అనసుర్య, జాల. మని, బి. కళావతి, గుడవత్. సోని, బి. తులసి, వ్. రమ

# గెలుపు ముందు వరసలో ఉన్నాం....

**-ఎంపీలు నామా, వద్దిరాజు రవిచంద్ర**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో గెలుపు వరస లో ముందు ఉన్నామని ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర లు అన్నారు. గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో నేలకొండపల్లి మండల నాయకులతో మాట్లాడారు... తొలుత మండల నాయకులను మండల ప్రస్తుత పరిస్థితుల గురించి ఆరా తీశారు. పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు అమలు చేయటం లో విఫలమైన తీరు ను ఓటర్ల కు వివరించాలని సూచించారు. ప్రతీ ఓటరు ను కలవాలని సూచించారు. బూత్ లెవల్ వారీగా సమయం లేదు కాబట్టి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బాధ్యత గా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఎమ్మెల్సీ జిల్లా అధ్యకుడు తాతా. మధు, పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.